THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంవత్సరానికి ... 27.00
ఆర నెలవత్సరానికి ... 14.00
మూడు నెలలకు ... 7.50
విడిగా పి ... 0-06
అదివారం సంచిక ... 1.25 పైసలు
మూడు నెలలకు చందాదారులు పత్రికను పంపరు

Estd. 1926 (02084) సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంచిక: 19 సంచిక: 106 | హైదరాబాదు, మంగళవారం 26-4-1966 | 4 పేజీలు 7 పైసలు

సంగీతంపై శాస్త్రీయ పరిశోధన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

శాస్త్రీయరీతుల్లో సంగీత శాస్త్రీయ దృక్పథాన్ని గూర్చి పరిశోధనకుగాను చతుర్థప్రణాళికలో ఒక పథకం చేర్చబడింది. రాగము, తాళము, స్వరము, స్వరకల్పనలపై వా, వివిధ వాయిద్యాలపైనేగాక, మనసుపై సంగీతప్రభావాన్ని గూర్చి గూడా పరిశోధన జరపటానికి నిర్ణయించబడింది. ప్రస్తుత ఆర్థికపరిస్థితిని దృష్టిలోపెట్టుకొని 1966-67 సంవత్సరానికి ఈపరిశోధనా కార్యక్రమానికి 60వేల రూపాయలు మాత్రమే కేటాయించారు.

(యు.పి.యస్.)

ఈయేడు ముసుపటివలె విద్యుత్తుకొరత ఉండదని డా. రావు

రాబోవు వర్షాకాలానికి ఆరు అంతర్రాష్ట్ర విద్యుత్ప్రసార మార్గాల నిర్మాణం

విద్యుత్పథకాలకై పెట్టుబడులకు కేంద్రమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 25

అంతర్రాష్ట్ర విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యాల్ని అభివృద్ధి పరిచే నిమిత్తం దక్షిణాది రాష్ట్రాలను కలుపుతూ ఆరు విద్యుద్వాహకమార్గాలను నిర్మించాలని విద్యుచ్ఛక్తి వ్యవహారాల దక్షిణ ప్రాంతబోర్డు నేడిక్కడ సమావేశమై నిర్ణయించింది. ఈ ట్రాన్స్ మిషన్ లైన్లలో కొన్ని 1966 చివరకు, మరికొన్ని 1967 మార్చినాటికి సిద్ధంచేయబడగలవనీ ఇవన్నీ మంజూరై ప్రణాళికలో చేరిఉన్న పథకాలేననీ బోర్డు అధ్యక్షుడు కేంద్ర జలవిద్యుత్కమీషన్ ఉపాధ్యక్షుడునగు డా॥ కె. ఎల్. రావు ఇక్కడ వెల్లడించారు.

మైసూరు, ఆంధ్రప్రదేశాలను కలుపుతూ పర్వాట యోజనాబాద్-హైదరాబాద్ విద్యావ్యాప్తం 110 కిలోవాట్లలైనుఅనీ మిగిలిన అయిదూరు 220 కిలోవాట్ల లైన్లుఅనీ డా॥ కె. ఎల్. రావు చెప్పారు. 1966-67 లో విద్యుచ్ఛక్తి కొరత మునుపటి అంతగా ఉండబోదని కేంద్రఉపమంత్రి శ్రీరావు ఆశించారు.

దక్షిణప్రాంత విద్యుచ్ఛక్తి బోర్డు నేడిక్కడ డా॥ కె. ఎల్. రావు అధ్యక్షతన సమావేశమైంది. ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షులు, చీఫ్ ఇంజనీర్లు హాజరయ్యారు. నేడు నిర్ణయించబడిన విద్యుచ్ఛక్తి ట్రాన్స్ మిషన్ లైన్లు ఇవి.

పంబా- మధుర (కేరళ-మద్రాసు); శరావతి-హుబ్లీ- మునీరాబాద్, కడప- నింగారపేట్- (మద్రాసు-ఆంధ్ర); ఏమోగా- మంగళూరు, మహాబాద్-హైదరాబాద్ (మైసూరు-ఆంధ్ర); మరోలైను పేరుగా మైసూరు ఆంధ్రలమధ్య నిర్మాణమౌతుంది. అది ఏపాయింట్ల మధ్య నిర్మాణమయ్యేది కేంద్ర జలవిద్యుత్కమీషన్ నిర్ణయిస్తుంది.

విద్యుదభివృద్ధికై పెట్టుబడులు

ఈ సాయంకాలం రాష్ట్ర వాణిజ్య మండలివారు దక్షిణ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షులకిచ్చిన హోటల్‌లో జరిపిన విందు సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి డా॥ కె. యల్. రావు విద్యుచ్ఛక్తి అభివృద్ధికయిఇతోధికంగా పెట్టుబడులు లభించాలని విద్యుదభివృద్ధిని నిరవరచడం దేశానికి నష్టప్రదమనిఅన్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పెట్టే పెట్టుబడులు పదేళ్ళలో తిరిగి చేతికి అందగలవనీ ప్రజల డిమాండ్లకన్న ముందు చూపులో విద్యుచ్ఛక్తి ఇంజనీర్లు డిజైనర్లుపథకాలు వేయాలనీఆయనతోరారు విద్యుచ్ఛక్తిని దేశం యావత్తు దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి చేసే కేంద్ర వ్యవస్థ అతిత్వరగా ఏర్పాటు కావాలని డా॥ రావు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షిణప్రాంతాలలో విద్యుత్కొరత, తూర్పు పశ్చిమ ప్రాంతాలలో విద్యుత్తు సంతృప్తికర పరిస్థితి ఉన్నాయనీ ఈ ప్రాంతాలను అన్నింటినీ ఎలా లింకు చేయాలో ఆలోచిస్తున్నామనీ ఆయనఅన్నారు.

వాణిజ్యమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ యం. జి. లక్ష్మీనరసు మాట్లాడుతూ దేశానికంతటికీ ఒకే విద్యుత్తు రేట్లుఉండాలనీ పరిశ్రమలమీదపన్నులు వేసి వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వడం సబబు కాదనీ అన్నారు.

దేశానికి ఒకే విద్యుత్తురేట్లుఅనేది మరో 10-15 సంవత్సరాలలో సాధ్యం కావచ్చున డా॥ రావు చెప్పారు. పరిశ్రమకు అధికరేట్లు వేసి విద్యుత్తును వ్యవసాయానికికక్కువరేట్లకివ్వవలసిందేనని నిజానికి పరిశ్రమలకు కన్న వ్యవసాయానికి లభించే విద్యుత్తురేట్లు ఎక్కువగా ఉన్నాయనీ కూడా డా॥ రావు తెలిపారు.

వాల్కాట్, డాంజేల పిటిషనులు ఉపసంహరణ

మే 4 నుండి మద్రాసులో కేసు విచారణ

బొంబాయి, ఏప్రిల్ 25

విదేశస్తుల చట్టం క్రింద తమను నిర్బంధంలో ఉంచి నందుకు భారత ప్రభుత్వ చర్యను చాలెంజి చేస్తూ డేనియల్ హైలీ వాల్కాట్, జీన్ క్లాడ్ డాంజేలా పెట్టుకున్న హేబియస్ కార్పస్ దరఖాస్తుల్ని నేడు ఇరువురూ ఉపసంహరించుకున్నారు. బొంబాయి హైకోర్టులో భారతప్రభుత్వము తరపు న్యాయవాది కొన్ని హామీ లిచ్చారు.

జనవరి 28 న నిర్బంధింపబడిన వాల్కాట్, డాంజేల కేసు మద్రాసులో మే 4 నుండి విచారణకు గైకొనబడుతుంది. మద్రాసులోనే వారిని నిర్బంధంలో ఉంచుతారు.

హైదరాబాదు మీదుగా మద్రాసు నుండి ఢిల్లీకి అదనపు విమానసర్వీసు

త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 25

మద్రాసు ఢిల్లీ నగరాలమధ్య హైదరాబాదు మీదుగా మరో విమాన సర్వీసు నడిపే అంశాన్ని కేంద్ర పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర రవాణా విమానయాన టూరిస్టుశాఖల మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి విలేకరులకు సూచించారు. మద్రాసుఢిల్లీరూటుపై ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఈ అదనపు సర్వీసు త్వరలో ప్రారంభించాలని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

ఇండియన్ ఏర్ లైన్స్ సంస్థ కొత్త బోయింగ్ విమానాలు మరికొన్ని సంపాదించిన తర్వాత ఈ అదనపు రూటుకు గాను ఒక జైట్ కౌంటు విమానం కేటాయించ వచ్చునని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఈ కొత్త సర్వీసులో విమానము మద్రాసులో ఉదయమే బయలుదేరి పదిగంటలకు ఢిల్లీ చేరుకుంటుందట.

కొత్తగూడెమునకు మున్సిపాలిటీ

కావాలని ప్రజల అభ్యర్థన

హైదరాబాదు, ఏప్రిల్ 25

శ్రీయుతులు సి. బి. ఆంధ్రూస్, సి. నారాయణ, పి. చలపతిరావుగారలు ఆంధ్రప్రదేశ్ హౌస్టుమెన్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలసి కొత్తగూడెం ప్రాంతపు 10 వేల పౌరుల పక్షాన ఒక మెమొరాండాన్ని సమర్పించారు. కంపెనీ మేనేజిమెంటు క్రింద దాదాపు 90 వేల ప్రజలు మంచినీరు, మురుగు నీటి పారుదల నీధిలైట్లు రోడ్లు వైద్య సౌకర్యాలులేక ఇబ్బందిపడుతున్నారని ఈ ప్రాంతానికి మున్సిపాలిటీని ఏర్పరుస్తే బాగుంటుందని సూచించారు. ముఖ్యమంత్రి వీరు తెలిపిన అంశాలను శ్రద్ధగా ఆలకించి సానుభూతితో పరిశీలించగలమని తెలిపారు.

ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్

శ్రీ నారాయణమీనన్ కొనసాగింపుపై లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఆలిండియా రేడియో డైరెక్టరు జనరల్‌గా శ్రీ నారాయణ మీనన్‌ను కొనసాగించడము కేవలం రాజకీయప్రభావాలవల్ల ఆశ్రిత పక్షపాతంవల్ల సాగుతున్న వ్యవహారమని నేడు లోకసభలో కాంగ్రెసు సభ్యులు శ్రీభగవన్‌ఝా ఆజాద్, శ్రీ డి.సి శర్మవిమర్శించారు. శ్రీమీనన్‌ను ఆ పదవికి యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ నిరాకరించి ఉంది.

సరైన అభ్యర్థి లభించేవరకూ శ్రీ నారాయణమీనన్‌ను ఆ పదవిలో కొనసాగించడానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒప్పుకున్నదని సమాచారమంత్రి శ్రీ రాజబహద్దర్ జవాబిచ్చారు.

సిరివరాల కెగబడినా నాటకకళను మరువరాదు

యువకళాకారులకు మంత్రి శ్రీపి.వి.జి.రాజు సలహా

(మానిలేఖిని)

హైదరాబాదు ఏప్రిల్ 25

ఎంతో అభివృద్ధిచెందిన విదేశాల్లోనూ, మనదేశంలోని కొన్నిరాష్ట్రాల్లోనూ కూడా నాటకకళకు మంచి ప్రోత్సాహం, ఆదరువు,పోషణ ఉన్నాయనీ ఆంధ్రరాష్ట్రంలో నాటకకళను అభివృద్ధిలోకి తీసుకరావాలనీ ఆంధ్ర రాష్ట్రంలో నాటకకళను అభివృద్ధిలోకి తీసుకరావడానికి ప్రతిసగరములోనూ థియేటర్ ఉద్యమం రెండ్కొనాలనీ రాష్ట్రమంత్రి పి. వి. జి. రాజు నేడు వాక్రుడించారు.

దాదాపు 2 సంవత్సరాల క్రితము పంజాబులో శ్రీవమైన ప్రయోగానికి గురై సుదీర్ఘకాల చికిత్సలవల్ల కోలుకొన్న మంత్రి శ్రీ పి.వి.జి రాజు తిరిగి బహిరంగవేదికపై ప్రవచనంగించడం ఇదే తొలిసారి.రవీంద్రభారతిలో వేదాయన వినోద కళాసమితి ప్రారంభోత్సవం జరిపారు.సమితిఅధ్యక్షులుశ్రీశాకూర్ హరిప్రసాద్ స్వాగతంచెప్పారు. సాంస్కృతిక రంగంలో గుడ్డివేటుగా వయోపరిచడంకన్న సంస్థలకిచ్చే సహాయము సద్వినియోగ మౌతున్నదా లేదాఅని శ్రద్ధచూపుతూ సరైన వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఉపన్యసిస్తూ విదేశాలలో సినిమా నటీనటులు నాటక రంగ స్థలముమీద కూడాఅనేక ప్రదర్శనలలోపాల్గొంటూ నాటక కళను ప్రజలకు సన్నిహితంగా ఉంచుతారనీ భారతదేశములో సినిమాలకు ఎగబడడం తప్ప నాటకకళపట్ల శ్రద్ధ బూనడం కనపించడం లేదని విచారం వ్యక్తపరిచారు.

విశ్వోదకళాసమితి ప్రారంభోత్సవానికి శ్రీ కాపీ ధర్మారావు అధ్యక్షత వహించారు ఉదారాశయాలు ఉత్కృష్ట కళాభిరుచి సాధించేదిక ఈ నాటి యువకులలో లేదనిపిస్తున్నదని శ్రీ ధర్మారావు పేర్కొన్నారు. ఎటు చూసినా గాఢాంధకారంగా, నిరాశాజనకంగా, నిరుత్సాహంగానున్న స్థితిమయంగా ఉంటున్న దేశార్థిక సాంఘిక పరిస్థితులమధ్య జీవిత మే భారమైపోతున్నప్పుడు వినోదానికిగల ప్రాముఖ్యం ఎంతైనావున్నదనినివో దాన్ని కళగా అభ్యసించి అభివృద్ధి పరచవలసిన అవసరం ఈనాడు ఎక్కువగా ఉన్నదనీ ఆయన అన్నారు. జీవితంపట్ల ఆసక్తిని ఆరోగ్యాన్ని కల్పించే అమృత ప్రాయమైన కళ వినోదమని ఆయన నిర్ధారించారు

సభకు శ్రీమతి మాధురీ రాజు కూడా వచ్చారు. శ్రీ మద్దూరి సత్యనారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు.

విమ్మట కుమారి ఈదర సుబ్బలక్ష్మి నృత్యంతో సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభమైంది. మహాకవి కాళిదాసు నాటకం ప్రదర్శించబడింది. వెలకొక ప్రదర్శనము ఇవ్వాలని వినోద కళాసమితి ఉద్దేశిస్తున్నది.

--+--

శాసన మండలి ఉప ఎన్నికలకు 8 మంది ఎన్నిక

పి. సి- సి. సమావేశములో నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 26

శాసనమండలికి ఇరుగు నున్న ఉప ఎన్నికలకు గాను ఏకగ్రీవముగా ఎనిమిది మంది అభ్యర్థులను కాంగ్రెసు ఎన్నికల కమిటీ నేటిఉదయం ఇక్కడ ఎన్నుకొన్నది.

పశ్చిమగోదావరి 2: తూర్పుగోదావరి 2, కర్నూల్ 2, చిత్తూరు 2, కడప 1, అనంతపురం 1 ప్రకారముగా ఈ అభ్యర్థులను ఎన్నుకొన్నారు.

పి- సి- సి- ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్ధారెడ్డి పై విషయం పత్రికా విలేఖరులతో వెల్లడిస్తూ అభ్యర్థుల పేర్లను చెప్పడానికి నిరాకరించారు.

కేంద్ర పౌర విమానయాన మంత్రి శ్రీ యస్- సంజీవరెడ్డి ప్రత్యేక ఆహ్వానముపై ఈ సమావేశానికి హాజరయినారు.

లారీ ప్రమాదాలు, ప్రాణ నష్టం

నల్గురి మృతి, నురోనలుగురికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ వద్ద నిన్న ఒకలారీ దారితప్పి అడ్డగల చెట్టు నడికొన్న ప్రమాదంలో ఇరువురు చనిపోయారు. మరోఇరువురు తీవ్రముగా గాయపడ్డారు.

మొన్నసిద్ధిపేటవద్ద మరోలారీ ప్రమాదము జరిగి కళాశాల తలకిందులైనందున ఒకరు చనిపోయారు.

అనంతపూర్ జిల్లా పరతంచేరు గ్రామంలో పేలుడు ప్రమాదంవల్ల ఒకరు చనిపోవడం మరొకరు గాయపడడము సంభవించింది. బాణాసంచా తుడగా పేలుడు పదార్థాలు లైటువడి అది పేలి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.



హైంసాకు మంచి నీటి సరఫరా పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 25

రు. 16 లక్షల వ్యయముతోకూడుకున్న మంచి నీటి సరఫరా పథకానికి హైంపాలో ఈ నెల 22 న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణా ప్రాంతీయ నిధులనుండి ఈపథకానికై పైమొత్తం ఇవ్వబడుతున్నది

ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు చైర్మన్ వి. గంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈపథకము వల్ల చిరకాలముగా ఉన్న మంచి నీటి కొరత హైంపా ప్రజలకు తీరగలదని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలని ప్రజలను కోరారు. హైంపా పట్టణ మున్సిపాలిటీ ముఖ్యమంత్రి కొరకవాన్మాన పత్రాన్ని సమర్పించింది.

ఈ వారంలోనే అత్యయిక పరిస్థితి తొలగింపు సాధ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

బహుశా ఈవారంలోనే దేశములో అత్యవసర పరిస్థితిని తొలగిస్తూ కేంద్రప్రభుత్వం ప్రకటన చేయవచ్చునని ఊహిస్తున్నారు.

నేడు కేంద్ర మంత్రి మండలి అత్యవసర చర్యలు జరిపి అత్యవసర పరిస్థితిని తొలగించే విషయము పరిశీలించి దిశ్రీమతి ఇందిరా అత్యయిక స్థితి తొలగింపునకు సుముఖత వెల్లడించి తోటి మంత్రుల అభిప్రాయాలనుకూడా సేకరించినట్లు తెలుస్తున్నది.

సిలోన్ రేడియోలో భారతీయ ఫిలిం సంగీతం బంద్

జూన్ 1 నుండి అమలునకు నిర్మాతల సంఘాల నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 25

ఈ సంవత్సరం జూన్ నెల 1 వ తేదీనుండి సిలోన్ రేడియో ద్వారా తమ తమ చిత్రాల్లోని పాటల్ని ప్రసారం చేయడానికి అనుమతించరాదని ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్ల సంస్థ ఫిలిం ప్రొడ్యూసర్ల గిల్డులు నిర్ణయం గైకొన్నాయి. ప్రొడ్యూసర్ల చర్యగా సిలోన్ రేడియో ద్వారా తమ ఫిలిం గీతాల ఆర్డర్ యిలా మొటుకు కూడా వీరుని కలిసి చేయడానికి నిశ్చయించారు.

సిలోన్ రేడియోతోగల ప్రసారపు ఒప్పందాలు రద్దుపరుచుకోడానికి జూన్ 1 వరకు వ్యవధి ఇవ్వబడింది. హిందీ ఫిలిం పాటలకు సిలోన్ రేడియో వ్యాపార విభాగంవారు రాయల్టీ ఇవ్వజాలమనీ తెలిపినందున ఈ నిర్ణయాలు గైకొనబడ్డాయి.

ప్రజలు ఆందోళనాత్మక విధానాన్ని వదలాలి

విజయవాడలో యు. ఎన్. ధేబర్ సలహా

విజయవాడ, ఏప్రిల్ 25

దేశఆర్థిక పరిస్థితినికుంటుపరుస్తున్న పెక్కు సమస్యల పరిష్కారానికిఆందోళనాత్మక ధోరణిని అనుసరించే బదులు నిర్మాణాత్మకంగా పనిచేయాలని భారత ప్రభుత్వ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులు యు. యస్ ధేబర్ ఇక్కడ పేర్కొన్నారు.

పట్టణ శాంతిసమితి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నిన్న ప్రసంగిస్తూ ధేబర్ దేశం పాతంత్య పొందిన గడచిన 18 సంవత్సరాల నుండి పెక్కు విప్లవాత్మకమైన మార్పులు వచ్చినా ఇంకా అసంపూర్తిగా పరిష్కారానికయి ఎదురు చూస్తున్న సమస్యలు ఎన్నో ఉన్నాయనీ ఆవేదన కొరత పెరిగి పోయిందనీ ఆవేదోత్పత్తిని పెంచడానికి శాస్త్రీయ మార్గాల అనుసరించాలని కోరారు.

గ్రామాలకు రోడ్లు పాఠశాలలు అప్పుడుప్రజలు కావాలి. ప్రజలకు వారి వారి సమర్థతలు విద్యాయోగ్యతల బట్టఉద్యోగాలు కావాలి ఇవన్నిపనులు ప్రభుత్వం కలసి పని చేస్తేనే సాధించగలుగుతాము,

విజయవాడ గాంధి పర్వతంపై చెట్లు నాటు కార్యక్రమము

గాంధీ పర్వతంపై చెట్లు నాటు కార్యక్రమముపై మూడవ దళకు అఖిల భారత ఖాదీ కమిషన్ చైర్మెన్ యు. యస్. ధేబర్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

మహాత్మాగాంధీ జీవితం మొదటి నుండి సత్యాన్వేషణ కృషిలోనే కొనసాగిందని సంఘాన్ని గూడాపరిశుద్ధం చేయడానికి వారు శ్రమించారని శ్రీ ధేబర్ అన్నారు.

గాంధీ స్మారక నిధి మనదేశమందు విజయవాడను కలుపుకొని మొత్తం ఏడు స్థలాలలో గాంధి స్మారకచిహ్నాలను నెలకొల్పి నిర్ణయించినది.ఇప్పటి గాంధీ స్మారకం, గాంధీ సాహిత్య గ్రంథాలయం, ఒ ఆడిటోరియంనిర్మించ పడుతున్నవి. స్థానం మరియు గ్రంథాలయానికి కీ శే లాల్ బహదూర్ శాస్త్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా॥ కొంపటిసూర్యనారాయణగాంధీజీని ఆదర్శంగా తీసుకొని నిస్వార్థసేవ చేయాలన్నారు.

--

రహస్యంగా రవాణా చేస్తున్న 897 క్వింటళ్ళ బియ్యం పట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 25

గత శుక్రవారంనాడు మెదక్ జిల్లా సరిహద్దు గ్రామంనుండి మైసూరు రాష్ట్రంలోకి రహస్యంగా బియ్యం చేరవేయబడుతుండగా 897 క్వింటళ్ళ బియ్యాన్ని అధికారులు స్వాధీనపరుచుకున్నారు ఇందుకు బాధ్యులైన 9 మందిని అరెస్టుచేశారు.

రైలు పేలుళ్ళ విద్రోహం లక్ష్యతీవ్రంగా దర్యాప్తు

కేంద్ర సీనియర్ అధికారి పయనం: కఠినచర్యలు గైకొనబడగలవని లోకసభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

అస్సాంలో ఇటీవల సంభవించిన రైలు పేలుళ్ళ ప్రమాదాలకు నాగవిప్లవకారులే బాధ్యులని తేలినట్లయితే నాగరాష్ట్రశాంతిచర్చల పట్ల ప్రభుత్వవైఖరి పూర్తిగా పునః పరిశీలింపబడగలదని నేడు లోకసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హామీఇచ్చారు.

ఇంతవరకూ ఈప్రమాదాలకు కారకులెవరో ఇకమీదట తేలలేదనీ కాబట్టి తొందరపడి నిర్ణయాలకురావలదని విజ్ఞప్తి చేస్తున్నానని ఆమె లోకసభాసభ్యులను కోరారు. సత్వరమే రైలుపేలుళ్ళ ప్రమాదాలను గురించిన దర్యాప్తు పూర్తి చేయించడానికి హోంశాఖలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారిని ప్రమాద స్థలాలకు పంపుతున్నట్లుకూడా శ్రీమతి ఇందిర ప్రకటించారు

యిండింగ్, డిబ్రూవద్దజరిగిన రైలు పేలుళ్ళనుగురించి నేడు లోకసభలో రెండున్నర గంటల పాటు ప్రత్యేక చర్చ జరిగింది. ఈ మూడు చర్యలకు పాల్పడినవారిపై కఠినచర్యలు గైకొనబడగలాయని ఆమె హామీ ఇచ్చారు. నాగరాష్ట్ర సరిహద్దుల సమీపంగా ఉన్న ఈరైల్వేలైనుపై (అస్సాంలో జరిగిన ఇటీవలి ఈ ప్రమాదాల్లో 100 మంది చనిపోయారు. 200 మంది గాయపడినారు. లోకసభలో అన్నివర్గాలవారూ ఈ ఘోర సంఘటనపట్ల ఆందోళన వ్యక్తంచేశారు.

చర్చకు కేంద్రరైల్వేల మంత్రి శ్రీ పాటిల్ తీర్మానం ప్రతిపాదిస్తూ ఇటీవలి పేలుళ్ల సంఘటనలు ఎవరికైనా వారక్తం ఉడుకెత్తించ గలవన్నారు. దోషులపై తక్షణం కఠినమైన ప్రతికారచర్యలు తీసుకోవడమే తన అభీష్టమన్నారు. నాగవిద్రోహులే ఈ పేలుళ్ళకు కారణమని ఆయన అనలేదుగాని నాగరహస్య నాయకులతో చర్చలను గురించి ప్రస్తావించి విద్రోహుల వ్యవహారాలతో సంబంధం లేని అమాయకులే లేరని పోయారని శ్రీపాటిల్ అన్నారు-కేవలం రక్షణ చర్యలే చాలవని ఆయన హెచ్చరించారు

చర్చ సందర్భంగా నాగవిద్రోహులకు పాకిస్తాన్- చైనాలు ఇస్తున్న ప్రోత్సాహాన్ని గురించి ప్రస్తావించారు మిజో, నాగవిద్రోహ ప్రతినిధి వర్గాలు చైనా పాక్ విదేశాంగ మంత్రులు కలిసినట్లు వి.ఎన్. విసభ్యుడు శ్రీ హేతాబారువా ప్రస్తావించారు

చివరి పేజీ చూడుడు

51 మంది రాజకీయ ఖైదీల విడుదల

హైదరాబాదు, ఏప్రిల్ 25

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈవేళ 51మంది అతివాద కమ్యూనిస్టు ఖైదీలను విడుదల చేసింది.

నేడు విడుదలైన వారిలో ఇద్దరు శాసనసభ్యులు శ్రీనరహరిపెట్టివెంకటస్వామి, శ్రీ గంజి రామారావులు కూడా ఉన్నారు, వీరు కాక నేడు విడుదలైన మరికొందరు అతివాద కమ్యూనిస్టు ప్రముఖులు వీరు:

ఎన్ వి. భాస్కరరావు. టి. సత్యనారాయణ, గదపాటి సత్యనారాయణ, రావి హేమారావు, పరుచూరి నాగేశ్వరరావు ఉప్పలేటి ప్రసాదరావు ఇద్దరు వీరారెడ్డి.

నేడు విడుదలైన కమ్యూనిస్టు ఖైదీలు చిత్తూరు, కడప, ఉభయగోదావరులు, ఖమ్మం, గుంటూరు, కృష్ణా, కర్నూలు, నల్గొండ, నెల్లూరు, విజయవాడ, విశాఖ, వరంగల్ జిల్లాల్లోని జైళ్లలో నిర్బంధంలో ఉంటున్నవారు.

--

మధ్యప్రదేశులో పురాతన శిథిలాలు

భోపాల్, ఏప్రిల్ 25

కుండానుర్ జిల్లా (మధ్య ప్రదేశ్) అడరాగ్రామంలో ఇటీవల జరిపిన తవ్వకాల్లో పెద్దవిగల మట్టి పాత్రలు కుండలు మున్నవురాతి యుగానికి చెందినవని నిశ్చయించబడుతున్నది.

అంటే క్రీస్తుపూర్వం రెండు వేల సంవత్సరాలనాటి చరిత్ర పుటలు కొన్ని లభించాయన్నమాట.

క్రీస్తుపూర్వం రెండువేల సంవత్సరాలనాడు, అంతకుపూర్వం సర్వదా, ఇండస్‌నదుల మధ్యనున్న ప్రాంతము మహావైభవతో తులతూగుతూ ఉండేదని ఈప్రాంతం ఆధారంగా శాస్త్రజ్ఞులు తెలిపారు.

రిపబ్లిక్ ఫోర్జ్‌ను ప్రాగావళం చేయాలి

ఆల్విన్స్‌కు అప్పగించరాదని ప్రాగా నిబ్బంది తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 25

జాతీయ ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వ రంగములోనిర్వహణకుగాను రిపబ్లిక్ ఫోర్జుకంపెనీని ప్రాగాటూల్స్ సంస్థకు అప్పగించాలిగాదిగా ప్రాగా నిబ్బంది యూనియన్ నిన్న సాయంత్రం యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించింది.

రిపబ్లిక్ ఫోర్జు కంపెనిని ఆల్విన్ సంస్థకు అప్పగించడంవల్ల ఈతత్వవసర సమావేశములో వ్యతిరేకత వెల్లడిరచబడింది. ఫోర్జు పరిశ్రమనునిర్వహించే సమర్థత ప్రాగాసంస్థకు ఉన్నదనీ బాగా దానిని ప్రైవేటు సంస్థ ఆధీనం చేయకుండా కార్మికులోకం కృషి చేయాలనీ శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు.

చేత్తలు, పండితులు అభిప్రాయ పడుతున్నారు.

చరిత్ర కాలాలకు నిధులలో నిండివున్న ఈ ప్రాంతాన్ని సాగర్ విశ్వవిద్యాలయానికి చెందిన పురాతత్వ శాస్త్రనిపుణుల బృంద మొకటి ఆచార్య కె. డి. బాజ్‌పాయ్ నాయకత్వాన సందర్శించి. పరిశీలనలు జరిపింది. ఇచ్చట లభించిన గుర్తుల, గులాలాకుల కాలంనాటి విగ్రహాలను నారు పరిశీలించి ఈ ప్రాంతమంతటా తవ్వకాలు జరపటంవలన పెక్కుచారిత్రక నిధులు లభ్యమవుతాగలవని వెల్లడించారు. (యు. పి. యస్)

నేటినుండి గురువారం వరకు
ప్రతిరోజు ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:

* విమల *

తా॥ వి.వి. రామారావు పాల్గొని.
రాజశ్రీ, గుమ్మడి, రేలంగి,
రమణారెడ్డి, రేవతి,
కమల్ - హైదరాబాద్

6 వ సంయుక్త వారం
వినస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిద్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం:
టి. ప్రకాశరావు

సంగీతం:
శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్
(వర్కింగ్‌వుమన్), హైదరాబాద్
మినర్వా-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలలో
అడ్వాన్సుగా టిక్కెట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ నిజామాబాద్ శ్రీవిజయ హన్మకొండ
తదుపరి మార్పు:
రీగల్ - లాహూర్
అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

17 వ సంయుక్త వారం
కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్ట్‌మన్‌కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని.

హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్‌మహేశ్వరి

సంగీతం: రవి

3 రోజులు మాత్రమే
లిబర్టీ హైదరాబాద్ ప్రకాష్ హైదరాబాద్
ఆటలు: 3-00 6-15, 9-30
మరియు రీగల్ బారంగాబాద్ రీగల్ లాహూర్
తదుపరి మార్పు:
శారదా - నాందేడ్
ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

గ్రామ నివారణ చర్యల సూచిలచడానికి సభ

హైదరాబాదు, ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్‌లో తరచుగా గ్రామానికి గురి అయ్యే ప్రాంతాలలో నివారణచర్యలను సిఫారసు చేయడానికి జూన్ నెలలో సమావేశం ఏర్పాటు చేయబడుతుందని పి.పి.సి. అధ్యక్షులు తిమ్మారెడ్డి ఇక్కడ వెల్లడించారు. ఈ సభకు నాల్గు రాయలసీమ జిల్లాలు తెలంగాణా కాస్కాడ్ జిల్లాలందు కాటకానికి గురయ్యే ప్రాంతాల ప్రతినిధులు హాజరవుతారు.

ఆంధ్ర పత్రికాధిపతి
వైశాఖ శుద్ధ పంచమి
రా॥ 12-8 అర్ధరాత్రి వ॥ 8-58
రాత్రి 8-27 మొ॥ 5-0 వరకు
రామానుజాచార్య జయంతి
(శాలివాహనశకము: 6-2-1888)
23-4-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

శ॥ ప్రపిల్ 1966 మంగళ వారం

నాగార్జునకొండ - పురావస్తు ప్రదర్శనశాల

—o—

మొన్న సాయంకాలం నాగార్జునసాగర ప్రాంతమందలి విజయపురిలో కేంద్ర విద్యామంత్రి శ్రీ మహమ్మదుఖాయి కరీంఖాయి చాగ్లాగారు పురావస్తు ప్రదర్శనశాల ప్రారంభోత్సవము గావించినారు. శ్రీ చాగ్లావంటి మేధావి, న్యాయశాస్త్ర నిష్ణాతుడు యీ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవముగావించుట శోభస్కరమైన సంఘటన. ఈ వస్తుప్రదర్శనశాల ఒక సుందర పర్వతము మీద యేర్పాటు చేయనైనది. ఈ పర్వతము అక్కడ ఒక ద్వీపకల్పముగా భాసిల్లుచున్నది. ఈ వస్తుప్రదర్శనశాల ఆంధ్ర దేశ చరిత్రకు, సంస్కృతికి శాశ్వతమైన, మహోజ్జ్వలమైన ప్రతిబింబముగా సర్వదా నిలిచి యుండగలదు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టునకు కొన్ని సంవత్సరాల క్రింద స్వర్గీయ శ్రీజవహర్ లాల్ నెహ్రూ ప్రారంభోత్సవముగా వించి యుండిరి. జవహర్ లాల్ కళాపోసకుడు; సౌందర్య పిపాసి. అనాడు ఆయన యీ కొండ మీద ప్రస్తుత వస్తుప్రదర్శనశాల యేర్పాటు చేయవలెనని సూచించి యుండెను. ఆ సూచన ఫలితముగా ఆ పరిసరములో ఎనిమిది మైళ్ళ చదరపు ప్రాంతమును త్వకము గావించి వెలికి దీయించిన అనేక పురాతన వస్తుసముదాయము యీ వస్తు ప్రదర్శనశాలలో చేర్పుట జరిగినది. ఈ వస్తుప్రదర్శనశాల నిర్మాణానికి మొత్తము అరువది లక్షల ఖర్చు అయినది. అందులో నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు పన్నెండు లక్షల మట్టుకు ఖర్చు చేసినది గా బోవుజూలై నైలమండి యీ ప్రదర్శనశాలను యాత్రికులందరు సందర్శించుటకు వీలు కాగలదని తెలియుచున్నది. వాస్తవానికి యీ పురావస్తు ప్రదర్శనశాల భారతదేశములోనేగాక సమస్త ప్రపంచములో గూడ ప్రశస్తమైనదిగా యాత్రికులను ఆకర్షించగలదు ప్రభుత్వ పురావస్తుశాఖ యీ ప్రదర్శనశాల యేర్పాటు కార్యక్రమమును చురుకుగా, చక్కగా నిర్వహించినది. ఇందుకు యీ శాఖకు అభినందించుచున్నాము. అనాడు జవహర్ లాల్ నెహ్రూ చేసిన సూచన యీ నాడు కార్యరూపము దాల్చి రమణీయ కళానిలయముగా రూపొందినది.

ఈ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవము గావించుచు శ్రీ చాగ్లా తమ సహజ గంభీర ధోరణిలో అమూల్యమైన ఉపన్యాసము గావించినారు. ఈ ఉపన్యాసములో వారు మన సంస్కృతిని వివరించి నాగార్జునసాగర్ ప్రాంతము నాటికి, నేటికి చరిత్రని నిర్మాణము గావించుచున్నదని ఉద్ఘాటించినారు ఈ ఉద్ఘాటన సర్వవిధాల సమంజసమైనది. గడచిన రెండు వేల సంవత్సరాలలో యీ ప్రాంతమున జరిగిన చరిత్రను గమనించుకొన్నప్పుడు ఒడలు పులకరించుచున్నది. సహస్రాబ్దాల సంఘటనలు మన మనోదర్పణమున ప్రతిబింబించుచున్నవి. ఆంధ్ర సంస్కృతి యెంత ప్రాచీనమైనదో, ఆంధ్రులు వివిధ రంగాలలో చేసిన కృషి యెంత మహత్తరమైనదో, ఆంధ్రుల దృక్పథము యెంత విశాలమైనదో, వారి సంస్కృతి యెంత ఉదారమయినదో మనకు వెల్లడియగుచున్నది. శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, కాకతీయులు ఆంధ్ర చరిత్ర నిర్మాణమునకు చేసిన దోహదము సుస్పష్టమయినది. కావునే శ్రీ చాగ్లాగారు యీ ప్రదర్శనశాల రెండువేల సంవత్సరాల పూర్వపు సంస్కృతిని సూచించుచున్నదని చెప్పినారు. అంతేకాదు; ఆధునిక భారతములో జరుగుచున్న అభివృద్ధికి గూడ నాగార్జునసాగర్ సజీవ చిహ్నమయి యున్నది. "అమరావతి పట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాడు" అని మనమహాకవి వర్ణించిన ప్రాంతము దీనికి సుమారు అరువది మైళ్ళ దూరములో నున్నది. అమరావతి విశ్వవిద్యాలయము సమస్త భారతానికి విజ్ఞాన కేంద్రమై యుండినచో నాగార్జునాచార్యుని ఆధ్వర్యమున నాగార్జునకొండలో (విజయపురి) వెలసిన విశ్వవిద్యాలయము సమస్త ప్రపంచానికి విజ్ఞాన కేంద్రముగా ఒప్పినది. అటువంటి యీ ప్రదేశమే యీనాడు సమస్త భారతదేశానికి ధాన్యాగారముగా రూపొందుచుండుట ఒక మహత్తరమైన సంఘటన. అందుచేతనే శ్రీ చాగ్లాగారు యీ ప్రాంతమున అనాదిగా నిరంతరము చరిత్ర నిర్మాణము జరుగుచున్నదనియు, శిలాయుగము నుండి యీ నాటివరకు భారతదేశ చరిత్రలో యీ ప్రాంతము సర్వవిధాల అగ్రగణ్యమై యున్నదనియు, మొన్న, నిన్న, నేడు, రేపులు యీ ప్రాంతమున సరసముగా సమన్వయ మగుచున్న వనియు చెప్పినారు. ఇందులో యెంత మాత్రము అతిశయోక్తి లేదు. హిందూమతముతో పాటు బౌద్ధము, విజ్ఞానముతోపాటు కళలు యిక్కడ సమరస భావముతో పెంపొందినవి. ప్రాచీన, ఆధునిక భారతముల రెండిటికి ఉత్కృష్టమైన వారధిగానున్న యీ ప్రాంతము సమస్త భారతీయులకే కాదు, సకల ప్రపంచ యాత్రికులకు గూడ దర్శనీయమైన కళా కేంద్రముగా ప్రపంచ ప్రదర్శనాలలో ప్రముఖ స్థానము నాక్రమించుచున్నది.

ఐజాల్‌లో క్రొత్త రేడియో స్టేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

అస్సాంలోని మిజోకొండల జిల్లా ప్రధాన కార్యాలయం ఐజాల్‌లో ఒక క్రొత్త రేడియో స్టేషన్ను నెలకొల్పనున్నట్టు నేడు లోకసభలో సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి శ్రీ రాజ బహదూర్ వెల్లడించారు

తన అశాఖ పరిధిలో 2.45 లక్షల ఖర్చుతో ఒక పోయర్ పవర్ ట్రాన్స్‌మిటర్ను నెలకొల్పగలరని ఈ శాఖ ఐజాల్ ఇంకా దగ్గరి ప్రాంతాల అవసరాలను తీర్చగలదని ఆయన వివరించారు.

అమెరికా రోడసీ యాత్రికులు రోడసీ నౌకలో యథాప్రకారంగా పున కంతదువుకుంటూ కాలక్షేపంచేస్తున్న ఒకదృశ్యం.

యువజన కాంగ్రెస్ స్వతంత్ర ప్రతిపత్తిని నిరూపించుకోవాలి

కీసరగుట్ట యువజన కాంగ్రెస్ శిబిరంలో శ్రీ గురుపాదస్వామి ఉద్బోధ

హైదరాబాద్, ఏప్రిల్ 25

యువజన కాంగ్రెస్ ఉద్యమానికి అవసరమయిన నిధులు, వ్యవస్థ, సంస్థ కార్యకలాపాలలో రావలసిన మార్పులు లేనందున ఉద్యమం కుంటువడి పోయిందని నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ యమ్. యస్. గురుపాదస్వామి వెల్లడించారు.

యువజన కాంగ్రెసు కేంద్ర సలహా బోర్డు సభ్యులుగా కూడ అయిన శ్రీ గురుపాదస్వామి నిన్న యిక్కడికి 20 మైళ్ళ దూరములో వున్న కీసరగుట్ట వద్ద యువజన కాంగ్రెసు శిబిరములో ప్రసంగించారు.

వారమురోజులపాటు కొనసాగే ఈ శిబిరములో వారు ఉపన్యసిస్తూ యువజన కార్యకలాపాలలో మాతృసంస్థల్ని తేవాలనే ప్రయత్నాలన్నీ విఫలమయినాయని చెప్పారు

విఫలం కావడానికి ముఖ్యకారణం యువజన కాంగ్రెసు వర్గీయ సంస్థ అయిన కాంగ్రెసుపై అతిగా ఆధారపడడమేనని ఆయన చెప్పారు. యువజన కాంగ్రెసులోకి కూడా అధికార పార్టీలోని దుర్గుణాలు అన్నీ ప్రాకి కేవలం అడుగుజాడలలో నడిచిపోయేదిగా తయారయినది. అలాకాకుండా ఈ సంస్థ స్వతంత్ర ప్రతిపత్తితో తన ప్రత్యేకతను నిరూపించుకోవాలని శ్రీ గోస్వామి ఉద్బోధించారు.

యువకుల్లో అసంతృప్తి ప్రబలడానికి కారణము తెలుపుతూ యువజనోద్యమములో యువకుల భవిష్యత్తు ఆశాజనకముగా లేకపోనడమని ఆయన అన్నారు. వివిధ రంగాలలో యువకులకు సరియైన శిక్షణయిచ్చిన పక్షంలో వారు తమ ప్రతిభను నిరూపించుకోగలరని శ్రీస్వామి ఆశాభావం వ్యక్తము చేశారు.

ఈదేశములో అవకాశాలు తక్కువ దారిద్ర్యం, అజ్ఞానం ప్రబలి వుంది. ఈ స్థితిలోనే యువకులనిరాశపడి స్తబ్ధతలోకి దిగిపోయే ప్రమాదం సంభవిస్తూ వుంది. యువకుల అసంతృప్తి నిరాశతొలగితే తప్ప దేశములో ప్రజాస్వామ్యం, సోషలిజం సఫలం కాదని శ్రీ గురుపాదస్వామి ఉద్ఘాటించారు.

యువజన కాంగ్రెసు ఉద్యమం మళ్ళీ విజయవంతముగా కొనసాగాలంటే యువకుల్లో ఆత్మ పరిశోధన అవసరమని, యువకుల శిక్షణకు, కార్యకలాపాలకు యువజన కేంద్రాలస్థాపన జరగాలని ఆయన ప్రతిపాదించారు.

ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ యువకులు మొదలు తమను తాము తెలుసుకొన్న తరువాత దేశాన్ని తెలుసుకోవాలని, అప్పుడు సమగ్ర పరిశీలనతో వారు ఇతరులకు నిర్మాణాత్మకముగా పుండగలరని అన్నారు- ప్రతి యువనాయకుడు శాసనసభ్యుడు కావాలని కలలుకంటే ఈ శాసనసభలు సరిపోవే మేనని ఆయన ఛలోక్తి విసిరారు-

మేధల్ పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకరరెడ్డి స్వాగతము చెప్పారు. ప్రాంతీయ ఆర్గనయిజర్ శ్రీ గోవర్ధన్ రెడ్డి శిబిరం ఉద్దేశాలను వివరించారు.

వర్ధంతి ఉత్సవాలు

చింతలపూడి, ఏప్రిల్ 25

ఇటీవల స్థానిక శ్రీ సంజీవయ్య హరిజన బాలికల హాస్టలు ఆవరణలో నవభారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ ప్రపంచ రాజకీయ వేత్త, అభినవమనువు బిరుదాంకితులు కీ॥శే॥ డా॥ బి.ఆర్. అంబేద్కర్ మహాశయుని 75వజన్మదిన మహోత్సవము అతివైభవముగా జరిగెను ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా సమితి కార్యదర్శి శ్రీ కృపాలినీగారు యీ సందర్భంలో యేర్పాటు చేయబడిన సమావేశమునకు అధ్యక్షత వహించారు.

హరిజననాయకులు, కార్యకర్తలు, చింతలపూడి తాలూకా వివిధగ్రామాల నుండి పలువురు పాల్గొన్నారు. నిన్న జాతీయ ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు యీ సమావేశంలో పాల్గొన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు డా॥ జి. గంగరాజు ఎం.బి.బి.యస్., డా॥ కె.వెంకటేశ్వరరావు ఎం.బి.బి.యస్., చింతలపూడి తాలూకా కోఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టరు, శ్రీ బి. ఆశీర్వాదంగారు తాలూకా సర్వేయరు శ్రీ జి. భైరవస్వామిగారు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం, ఆశీర్వాదం బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్‌గారి జన్మవృత్తాంతమును గురించియు ఆయన అటలానివానిగా జన్మించి ఆ జాతుల ఉద్ధరణతోపాటు భారతదేశస్వాతంత్ర్య సముపార్జనకు నెరవిన అకుంఠితసేవాదక్షతను గురించియు నవభారత రాజ్యాంగ చరిత్ర రచనలో ఆయనచేసిన కృషిని గురించియు స్వాతంత్ర్యంతోపాటు సర్వ మానవ సమానత్వంకొరకు ఆయన ప్రసంచరాజకీయ చతురులతో నెరపిన శక్తివంచనలేని కృషిని గురించియు చక్కగా వివరించుచూ మాట్లాడారు

ఆయన విశిష్టతను సేవాసక్తి గురించి భారత ప్రభుత్వము ఆయన ఫోటోతో 15న పై. తపాలా బిళ్ళల విడుదలచేసి ఆయన పట్ల తమకుగల కృతజ్ఞతను వెల్లడించినందుకు ప్రభుత్వాన్ని అభినందించుచూ మాట్లాడారు ఆయన ఆశయ పరిపూర్ణమునకు బాలబాలికలు, యువతీ యువకులు, ఉద్యోగులు, కుమ్మజాత్యుద్ధరణ కార్యకలాపాలను చేపట్టవలసిందిగా పెద్దలు కోరారు. శ్రీమతి జి కోటేశ్వరి గారు యిచ్చిన అల్పాహారవిందుతోను శ్రీ జి. ప్రసాదరావుగారి అభివందనాలతో సా॥ 7గంటలకు యీసమావేశం ముగిసింది.

ఇబ్రాహీంపట్టణం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 25

ఇబ్రాహీంపట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలకు పంచాయతీరాజ్ మంత్రి డా॥ యమ్. యస్ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేశారు

హైదరాబాదు జిల్లాలో స్వాతంత్ర్యానికి పూర్వం 8 నుండి 10 పాఠశాలలు మాత్రమే వుండేవని. ఇప్పుడు వెయ్యి పాఠశాలలకు పైగా నెలకొనడం విద్యారంగంలోనే విజయమని మంత్రి అన్నారు.

ఈ సందర్భంలో జిల్లా పరిషత్తు చైర్మెన్ శ్రీ యమ్ భోజరెడ్డి, కలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు తదితరులు ప్రసంగించారు.

ఫిలిప్పీన్స్ రంగంలో జాడతెలియనివారు

ఒకరు మినహా అంతా లభించారని విదేశ వ్యవహారాల మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

గత సెప్టెంబర్‌లో ఇండియా-పాకిస్తాన్ సాయుధ ఘర్షణ జరిగినప్పుడు ఫిలిప్పీన్స్ విభాగంలో జాడతెలియకుండా పోయిన 117 మంది భారతజాతీయులలో ఒకరు మినహా అంతా భారతదేశానికి పాకిస్తాన్ మండి పంపబడినారని విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ నేడు లోకసభలో తెలిపారు.

మిగిలిన ఆ ఒకరిని గూడా పాకిస్తాన్ భారతదేశానికి పంపగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

హిందీ ప్రచారక విద్యాలయాలు

హైదరాబాదు, ఏప్రిల్ 25

దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసు వారిచే హిందీ ప్రచారక విద్యాలయములు సం. 1966-67 కొత్త తరగతులు విజయవాడ, చిత్తూరు కేంద్రములలో ప్రారంభింపబడుచున్నవి. సభవారి ప్రవీణ పరీక్ష యందుత్తీర్ణులైనవారు మాతృభాషా విద్యాలయములో చేర్చుకొనబడుదురు.

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

ఆర్యా!

ఆంధ్రదేశంలో అనధికార అంచవాల ప్రకారం దాదాపు 80 వేల మంది ఆయుర్వేద వైద్యులు వున్నారు. వీరిని ప్రభుత్వము గుర్తింపు చేయుటకు గాను 1956 లో శ్రీ॥ శ్రీ॥ కళా వెంకట్రావుగారు ఒక చట్టమును తీసుకొని వచ్చిరి. తదనుగుణముగా వైద్యులు నమోదు 31-5-65 వరకు జరిపి అవి వేయడమైనది. లోద్దువారి దృష్టిలోను చట్టమును తెచ్చినవారిదృష్టిలోకూడా అప్పటికి, అప్పటివరకు వున్న అనుభవ వైద్యులు అందరు నమోదు కాగలరని అభిప్రాయపడిరి. కాని మారుమూల పల్లెగ్రామములలో నివసించుతూ తమతమ పరిధులలో మాత్రమే వుండే యీ వైద్యులు పరియైన సమాచారం తెలియక నమోదు చేసుకొనలేకపోయినారు. ఈ విషయమును గమనించిన ఆంధ్ర ఆయుర్వేద లోద్దువారు, ఆంధ్ర ప్రభుత్వమువారు మరియొక అవకాశముగా 1956 వ సంవత్సరపు 26 వ ఆంధ్ర చట్టములోని 27 (1) (ఏ) వ పెక్షను క్రింద ఆయుర్వేద వైద్యులను రిజిష్టరు చేయుటకు నిర్ణయించినారు. ఈ అవకాశము ప్రతి ఆయుర్వేద వైద్యుడు సద్వినియోగము చేసుకొనగోరుతాము.

ఇట్లు
దూబగుంట రాధాకృష్ణమూర్తి
ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద సమాచార సహాయ కేంద్రం, నాగార్జున భవన్
విజయవాడ - 2

అధికారుల జాప్యం పట్ల నెప్రజలఅసంతృప్తి

కాంగ్రెస్ సంస్థలో ప్రజలకు విశ్వాసం పోలేదని శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 25

జిల్లా అధికారులు, కలెక్టర్లమధ్య సమన్వయం లోపించడంవల్ల, నియమ నిబంధనల అడ్డంకివల్ల ప్రతి జిల్లాలో అతిముఖ్యమైన పనులు ఆగిపోతున్నాయని ఏ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ విమర్శించారు.

గాంధీభవన్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కరువు ప్రాంతాలలో మంచి పీటి ఏర్పాటు తదితర కార్యాలలోనం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ఏవో కొన్ని నిబంధనలవల్ల ఈసహాయ కార్యక్రమాలు ప్రజలకు వెంటనే అందడంలేదని ఫిర్యాదుచేశారు.

ఈ పత్రికా సమావేశంలో శాశ్వత కరువు నివారణ సంఘం చైర్మన్ శ్రీ సి బాలిరెడ్డి కూడా వున్నారు.

అధికారుల జాప్యానికి శ్రీ తిమ్మారెడ్డి ఒక ఉదాహరణఇస్తూ ఇటీవల ముఖ్యమంత్రి తన సమక్షంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో రెవెన్యూ బోర్డు సభ్యులు ఒక్కొక్క జిల్లాను కేటాయించుకొని పర్యటనలు సాగించాలని ఆదేశించారని, కాని ఇంతవరకు ఆ పని జరగలేదని చెప్పారు.

తాను గ్రామాలలో పర్యటించినప్పుడల్లా అసలు ప్రజలు అధికారులపై నే ఫిర్యాదులు చేస్తున్నారు. కాని కాంగ్రెస్ సంస్థపై కానీ, వాయకులపై కాని ఫిర్యాదులు చేయడంలేదని ఆయన వెల్లడించారు.

ప్రజలు అధికారులతోనే తమ సమస్యలను ఫిర్యాదుచేస్తేతప్ప అధికారులు పనిచేయరని శ్రీ తిమ్మారెడ్డి పరిస్థితిని మాటిరారు.

ప్రజావసరాలకనుగుణంగ ఉత్పత్తిసమస్యల పరిష్కారం

అవసరమని "చెరుకు అభివృద్ధి" గోష్ఠిలో ప్రధాని శ్రీమతిఇందిర విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

దేశ ఆర్థిక, వ్యావసాయిక, పారిశ్రామిక సమస్యలకు పర పరిసంబంధం వున్నదని వాటిని విడిగా పరిశీలించిపరిష్కరించలేమని నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీఉద్ఘాటించారు

భారత చక్కెర కర్మాగారాల సంఘం ఇక్కడ సమ్రాట్‌హోటల్‌లో ఏర్పాటుచేసిన రెండురోజుల "చెరుకు అభివృద్ధి" గోష్ఠికి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవము చేశారు, చెరుకుఉత్పత్తి తదితర సమస్యలను ప్రజల అవసరాల కనుగుణముగా పరిశీలించి ఇతర రంగాలను దృష్టిలో పెట్టుకొని పరిష్కరించాలని ఆమె అన్నారు

ఉత్పత్తి తదితర సమస్యలను నిపుణులు శాస్త్రజ్ఞులు, పరిశోధకులు పాంకేతిక నిపుణులు జాగ్రత్తగా పరిశీలించి ప్రజల అవసరాలను గ్రహించి దేశానికి తోడ్పడాలని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆకలిని తీర్చడముతోపాటు వారిఆరోగ్యాన్నికూడాకాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికివుంది సరియైన పౌష్టికాహారం రికి అందాలని ఆమె కోరారు.

వ్యావసాయిక రంగంలో అధికోత్పత్తి ఆహార సమస్యనే కాకుండా పరిశ్రమలకు కావలసిన ముడిసరకుల సమస్యను తీర్చగలదు. ఈ సమస్యను విడదీసి పరిష్కరించలేము ప్రజలజీవనస్థాయిని పెంపొందించవలసిన అవసరాన్ని వారు కొట్టి దిప్పారు.

చక్కెరపరిశ్రమను శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ వచ్చే 10 ఏళ్ళల్లో చక్కెర ఉత్పత్తి రెండింతలు కాగలదని ఎగుమతి పెంచి విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయవచ్చునని ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

బీహార్, ఉత్తరప్రదేశ్‌లు చెరుకును అత్యధికంగా పండించే రాష్ట్రాలు కాని ఎకరాకు జరుగుతున్న చెరుకు ఉత్పత్తి తక్కువ. శాస్త్రీయవిధానాలతో ఈ ఉత్పత్తిని పెంచించవలసిన అవసరము వుందని ప్రధాని కోరారు.

యమ్ పి ఇండియన్ షుగర్ మిల్స్ సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. జైపూరియా స్వాగతోపన్యాసమిస్తూ నాల్గో ప్రణాళికాంతానికి 45 లక్షల టన్నుల చెరుకును ఉత్పత్తి చేయాలనే ఆంచనాను వెల్లడించారు.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సంవత్సరముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లుగాని గుప్తరోగము గలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే సరిగ్గా యీ వైద్యము పొందండి. డాక్టరుగారు అతుల రోగులను బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క ఏరోగమైన, పైల్స్, దమ్ము మీకు ఏవిధమైన సంశోచము లేకుండ బాగుగా చేయబడును. నరముల బలహీనత విజిలిమిమన్‌లతో చేయబడును. ఒకే రోజులోబాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్-(ఏ.పి.)

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా పౌష్టికరమైన మందులను తిను కొనుట వలన రోగము వయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు చాల విధములైన గుప్త రోగములను నయముచేసిన వారినికలిసినొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

వరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. గిని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము ... ఉ॥ 7 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు పక్కన

సికింద్రాబాద్.

యాత్రికుల ప్రయాణపు బస్సు

(ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖవారిచే ఏర్పాటైనది)

ఆంధ్రప్రదేశ్‌లోని 21 పుణ్యక్షేత్రముల దర్శించి ఆరాధించుటకు అపురూపావకాశము అధునాతనమైన అన్ని సౌకర్యములతో కొత్త లగ్జరీకోచ్‌లో ప్రకృతి దృశ్యాలచూచి ఆనందించండి. మీ వసతుల చూచుటకై గైడ్‌కలదు. నాగార్జునసాగర్, శ్రీశైలం, మహానంది, అహోబిలం, బ్రహ్మంగారిమఠం, దేవునికడప, తిరుమల, తిరుపతి, తిరుచానూర్, కాళహస్తి, వెల్లూరు, కొత్తపట్నం (సముద్ర స్నానం), మంగళగిరి, విజయవాడ, భద్రాచలం, ఖమ్మం, వరంగల్, వేములవాడ, కొలనిపాక, యాదగిరిగుట్ట.

ఒక ప్రయాణానికి ప్రయాణికుల సంఖ్య	....	44
ప్రయాణపు కాలం	....	11 రోజులు
దూరము	....	1500 మైళ్ళు

ప్రశాంత వాతావరణంలో ఆరాధించండి; ఆహ్లాదంగా ప్రకృతి దృశ్యాల తిలకించండి. అన్నికలిపి ఛార్జీలు. 100/- పిల్లలకు రు. 75/-

మొదటి బస్సు 15-4-66 ఉ॥ 10-0 గం. హైదరాబాద్, హిమాయత్‌నగర్, కాలాతీతవన్ నుండి బయలుదేరింది. రెండవ బస్సు 8-5-66న హిమాయత్‌నగర్, కాలాతీతవన్ నుండి బయలుదేరును తరువాతబస్సు 17-5-66న బయలుదేరును. 10 రోజులు ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి. ఇతర వివరములకు కమీషనర్, పర్సనల్ అసిస్టెంటును లేక, ఆరాధన ఎడిటర్, ఫోన్: 32712 ద్వారా సంప్రదించండి.

జి. నారాయణచెట్టి,
కమీషనర్

దేవాదాయ ధర్మాదాయ (పరిపాలన) శాఖ
హైదరాబాద్-29

నేటి రాత్రి — నేటి రాత్రి

చందమామ వారి: ***దొంగల్లో దొర***

నిర్మాత: డి. ఎల్. నారాయణ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా॥ ఎ. వాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి, కీ॥ శే॥ ఆర్. వాగేశ్వరరావు.

కమల్- హైదరాబాద్
ఆటలు: 8-00, 6-15, 9-30 —నవయుగ

నేడే చూడండి — నేడే చూడండి

